W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-6-2025

వెనుకబడిన రైతుకు ఆధునిక పద్ధతులు అందే దారిని మళ్లీ తీసినట్లయింది. కొన్నేళ్లుగా నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం.. చిన్న, సన్నకారు రైతులకు జీవనోపాధి ప్రాణ వాయువుగా మారనుంది. ఖర్చు తగ్గించి, దిగుబడి పెంచే దిశగా ప్రభుత్వం మరోసారి సబ్సిడీతో యంత్రాల పంపిణీపై అడుగులు వేసింది. రైతుకు భరోసా ఇచ్చే ఈ చర్య.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునర్జీవం ఇవ్వనున్న ఆశలు పెంచుతోంది.



06

# రైతు చేతికి మళ్లీ కల్టివేటర్ సాయం

## విస్తృత పథకానికి మళ్లీ ప్రాణవాయువు

## వెనుకబడిన పంటలకు యాంత్రీకరణ తోడ్పాటు

### పట్టినట్టే పడిన పథకం.. ఇప్పుడు పునఃప్రారంభం

- తెలంగాణ రైతుకు మళ్లీ యంత్రాల వంతు వచ్చింది. రాష్ట్రంలో కొన్నేళ్లుగా నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
- రైతుల అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, పనిముట్లను సబ్సిడీపై అందించేందుకు రూ.104 కోట్లు కేటాయిస్తూ, పథకం అమలుకు మార్గం సుగమం చేసింది. ఇందులో భాగంగా శ్రమను తగ్గిస్తూ, కూలీ ఖర్చును నయం చేస్తూ, సమయాన్ని ఆదా చేస్తూ దిగుబడి పెంచే దిశగా వ్యవసాయ యాంత్రీకరణ కీలకంగా మారుతోంది.



06

## మావోయిస్టుల హెచ్చరిక

సుక్మా జిల్లా కొంటా బ్లాక్‌లో మావోయిస్టుల హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. కొంటా, గోల పల్లి, కిష్టారాం, చింతగుఫా, పోలంపల్లి, డోర్నపాల్, ఎర్రబోర్, భెజ్జి వంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న ఫారెస్ట్ గార్డులు, పట్వారీలపై మావోయిస్టులు ఘాటుగా స్పందించారు.



05

## సండే బ్రిక్స్ ఛాలెంజ్ విజయవంతం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానం లో నిర్వహించిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్" విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్య లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ సెషన్ ప్రారంభానికి ముందే పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగు నీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి.

# యుద్ధాన్ని విరమించి శాంతి నెలకొల్పాలి

## అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు...





**(కూసుమంచి, మహా):** అమెరికా అండదండలతో ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేసి శాంతి నెలకొల్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు కోరారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం చీర్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అమెరికా అండదండలతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాను ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇరాన్ పై దాడి చేసి పసిపిల్లలను, మహిళలను, వృద్ధులు అని చూడకుండా చంపేస్తూ ఉన్మధంతో వ్యవహరిస్తోందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల నిలబడాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్ గఢ్ లోని అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడానికి మావోయిస్టులు, ఆదివాసీలు, అడ్డుగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేస్తూ అమానుషంగా చంపేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు పండించిన సన్నరకం ధన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు రూ .500 బోనస్ ను ఇస్తామని ప్రకటించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పంట బోనస్ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఏసంగిలో సన్నరకం దాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బోనస్ ను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్,జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మాజీ సర్పంచుల భారతి, తాళ్లూరి రవి,పాలేరు సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్, వీరబాబు, సాగర్, మాధవరావు, ముత్యాలు, ఉపేందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు



**కూసుమంచి, జూన్ 22, మహా:** కూసుమంచి మండలం లింగరాం తండా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అండగా నిలిచారు. ఆ కుటుంబానికి కొంత అర్థిక సహాయం చేశారు. బానోతు వెంకన్న అకాలమరణం చెందగా ఆయన సతిమణి వనిత, కుమారులు అజయ్, చంటి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వడ్తయ్య వినోద్, బానోత్ నవీన్,బానోతు రవి, బాసు,చిన, వీరన్న, శ్రీను అర్థిక సహాయం చేశారు. బానోతు రవి, వీరన్న పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**టేకులపల్లి - మహా :** ఎవరు ఎటుపోతే మనకెందుకులే అనుకునే రోజుల్లో మానవత దృపథంతో మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి గొప్ప మనసు చాటుకున్న స్నేహితులు, వివరాల్లోకి వెళితే పదవ తరగతి 2000 సంవత్సరంలో బ్యాచ్ విద్యార్థులు తమ మిత్రుడు లచ్చ తండా గ్రామానికి చెందిన బానోతు మంగీలాల్ మిత్రుడి కుటుంబానికి 50000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి గొప్ప మనుషులు చాటుకున్నారు మానవత హృదయంతో ఈ సహాయం చేసిన మిత్రులకి పలువురు అభినందనలు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు బాలకృష్ణకు ఘన సన్మానం



**తల్లాడ, జూన్, 22 (మహా):** ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మోదుగు బాలకృష్ణను తల్లాడలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలకృష్ణను వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, మండల నాయకులు పొన్నం కృష్ణయ్య, జర్నలిస్టులు గొడ్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడుతూ ఉన్నత పదవులను అధిరోహించిన బాలకృష్ణను వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పుర ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, ప్రభుత్వ సౌకర్యాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి టీచర్ మృతి



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం గాదెపాడు చెందిన అంగన్వాడి టీచర్ సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఇస్మాయిల్ సతీమణి మహబూబీ కామేపల్లి మండలం ముచ్చర్ల స్టేజి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబీ తీవ్రంగా గాయపడింది ఆమె చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆసుపత్రిలో మృతి చెందింది. మృతదేహాన్ని స్వగ్రామం గాదెపాడుకు తరలించారు. మహబూబ్ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం), సిఐటియు నాయకులు మృతదేహాన్ని ఆదివారం సందర్శించి సీఐటీయు పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీఐటీయు, సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తగా సిఐటియూ లో మహబూబి చేసిన సేవలను కొనియాడారు. భర్త ఇస్మాయిల్ సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులుగా కొనసాగుతుండగా మహబూబి శ్రామికులు, మహిళా ఉద్యమం కోసం అంకిత భావంగా పనిచేశారన్నారు. ఆమె మరణం పార్టీకి, ఉద్యమానికి, కుటుంబానికి తీరని లోటన్నారు. నాయకులు భర్త ఇస్మాయిల్ సానుభూతిని తెలిపారు. ఖమ్మం ఆస్పత్రిలో మహబూబి కి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, రమ్య నివాళులు అర్పించగా గాదెపాడు లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు కే. ఉమావతి, కేసగాని ఉపేందర్, భూక్య లక్ష్మణ్, వజ్జా రామారావు, కల్తి రామచంద్రయ్య, రేగళ్ల మంగయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) నాయకురాలు దుగ్గి పాపారాణి, ఎస్. నాగమణి తదితరులు ఉన్నారు.

## కారేపల్లిలో మాదకద్రవ్యాలపై పోలీసుల అవగాహన

**కారేపల్లి, మహా :** కారేపల్లి లో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు.



## సిపిఐ పార్టీ గ్రామ శాఖల మహాసభలు




**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలోని సులానగర్, సింగరేణి కాలనీ, టేకులపల్లి గ్రామ శాఖల మహాసభలు జరిగాయని టేకులపల్లి మండల సిపిఐ కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... అధికారం ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుంది. దేశంలో అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ ఆ పార్టీలో కార్మికులు. కర్షకులు. పేద. బడుగు బలహీన వర్గాలు పనిచేస్తున్నాయని వారి హక్కుల కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని అన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు ఎజ్జు భాస్కర్ గూగులోత్ శ్రీను భానోత్ వీరన్న ఇస్లావత్ రవీందర్ సోనీ తదితరులు పాల్గొన్నారు

# ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, మహా:** అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం – మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం – సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి అండగా నిలిచిన గుంపెల్లగూడెం వాసులు



**కారేపల్లి, మహా:** గ్లోబలైజేషన్ సమాజంలో సమిష్టితత్వం సన్నగిల్లుతున్న తరుణంలో కారేపల్లి మండలం గుంపెల్లగూడెం వాసులలో మానవత్వం పరిమళిస్తోంది. గ్రామంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు బాదావత్ వీరన్న కుటుంబానికి గ్రామ ప్రజలు, యువత, గ్రామ ఎంప్లాయిస్ ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. వీరన్న ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గ్రామంలో యువత విరాళాల సేకరించి రూ. 46,500 నగదును సేకరించి అందించగా, గ్రామ ఎంప్లాయిస్ తమ వంతుగా మరో రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న కాంతి కి గ్రామ ఉద్యోగ యూనియన్ తక్షణ సహాయంగా 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల మరణించిన భూక్యా బాలు కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఏ ఒక్కరు ఆపదలో ఉన్నా, అనారోగ్యం పాలైనా, మరే ఇబ్బందుల్లో ఉన్నా, గ్రామ ప్రజలు, ఆ ఊరి ఎంప్లాయిస్ తక్షణమే స్పందించి, తమ వంతు సహాయం అందిస్తూ ఆపదబంధులుగా నిలుస్తున్నారు. వారి దాతృత్వానికి, సేవాభావానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# రైతుల ఖాతాల్లో 373 కోట్ల రైతు భరోసా

**ఖమ్మం, మహా:** రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

**ఖమ్మం క్రైమ్, మహా:** మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రేవతి సెంటర్ చెందిన యువత కు అవగాహన కార్యక్రమం స్థానిక కవిత డిగ్రీ కాలేజ్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.






# వట్టికూటి జగదీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**చింతకాని, జూన్ 22 (మహా):** చింతకాని మండల పరిధిలో అనంతసాగర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు వట్టికూటి జగదీష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబ సభ్యులను చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి,మండల కాంగ్రెస్ నాయకులు ఓర్స్ వీరభద్రం, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, అనంతసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు రవి, గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఇటుకరాళ్ల లెనిన్, తూము కోటేశ్వరరావు,బత్తుల శ్యాంసుందర్, నెల్లూరు కోటి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి




**ఖమ్మం సిటీ, మహా:** యువత ఎదుర్కొంటున్న సమస్య ప్రధానంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నది ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ అని, తన జిల్లా స్థాయి జనరల్ కౌన్సిల్ లను జూన్ 28న ఖమ్మం నగరంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్ ఎన్ వి రాకేష్ లు తెలిపారు. ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు యువకులకు విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందిందని అందువలనే గడిచిన ఎన్నికలలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజల యువకులు బుద్ధి చెప్పారని వారు అన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో కాలం గడపకుండా ఇచ్చిన హామీలను అమలకు పూనుకోవాలని అన్నారు గత పది సంవత్సరాల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని,పని చేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు యువత ఉద్యోగ ఉపాధి లేక ఈజీ మనీకీ అలవాటు పడి బెట్టింగ్ యాప్స్ కు బానిసవుతున్నారని బెట్టింగ్ల డ్రగ్స్ గంజాయి వల్ల యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు జె.భరత్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఇస్లావత్ రమేష్ సిహెచ్ ధరణి నగర అధ్యక్ష కార్యదర్శులు అశోక్ మక్కా రవీందర్ నాయకులు డి చందు శివలాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

### ఘనంగా పట్టణ 6వ మహాసభ




**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం: భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించనున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి –పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ఖమ్మం త్రీటౌన్ ఏరియా ఆరవ మహాసభ ఆదివారం జెట్టి రంగారావు ప్రాంగణం (గోల్డ్ కాంప్లెక్స్ గాంధీచౌక్)లో భూక్యా రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సురేష్ –మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పట్టణీకరణ పెరిగిందని ముఖ్యంగా ఖమ్మం నగర జనాభా గణనీయంగా పెరిగి ఐదు లక్షలకు చేరుకుందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగడం లేదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు జీవనోపాధ కోసం ఖమ్మం నగరానికి వలస వచ్చారని వలస వచ్చిన వారికి ఉపాధి కల్పనలో సైతం ప్రభుత్వం వైఫల్యం చెందిందని సురేష్ తెలిపారు. పట్టణ పేదలకు సైతం జాతీయ ఉపాధి హామీ –పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు ఉండి ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇంటి –పథకానికి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. చాలా కాలంగా పట్టణంలో నివాస –స్థలాల పంపిణీ జరగలేదని నివాస స్థలం లేని పేదలందరికీ నివాస స్థలాలను తక్షణం పంపిణీ చేయాలని కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను పేదలకు నివాస స్థలాలుగా పంపిణీ చేయాలని సురేష్ ప్రభుత్వాన్ని –డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ఏడాది శత ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుందని ఈ దేశంలో కార్మికులు, పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంటోనూ ఆ తర్వాత మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలోనూ సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన సిపిఐ శత సంవత్సర ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్ 26న ఖమ్మంలో జరుపుకోనుందన్నారు. ఈ సందర్భంగా 20 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. –మహాసభల్లో ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు –ఆయన తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోజడ్ల సూర్యం, త్రీటౌన్ కార్యదర్శి నూనె శశిధర్, వరదా –నర్సింహారావు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ



**ఖమ్మం రూరల్ మహా:** నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ నాయకుడు మద్దులపల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ ఆర్ బి ఆలీ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. అనంతరం మండలంలో వివిధ గ్రామాల పర్యటించారు. వచ్చే మార్గంలో పోల్లేపల్లిలో గడ్డికొప్పుల నాగరాజును ఆప్యాయతంగా ఎలా ఉన్నావు అట్టు పలకరించాడు. పోల్లెపల్లిలోని సాగర్ కాల్వ క్రింద భూములు కోల్పోతున్న రైతుల గురించి వివరించాడు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణు మాజీ సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి జర్పుల లక్ష్మణ్ వెంకన్న మట్ట వెంకటేశ్వరరావు మైబలి పొల్లెపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మర్రికంటి వెంకటేశ్వర్లు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## భూక్యా వీరభద్రంను పరామర్శించిన సిపిఐ(ఎం)నేతలు



**వైరా, మహా:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంను సిపిఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు, జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాలంగి హరికృష్ణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు పరామర్శించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**ఖమ్మం సిటీ , మహా:** స్థానిక కొత్త బస్టాండ్ వద్ద జరిగిన సమావేశంలో కొత్త బస్టాండ్ మరియు పాత బస్టాండ్ ఆటో అడ్డ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు పేర బోయిన మోహన్ రావు , పాల్వంచ కృష్ణ , దేవత్ చిన్ని , రావుల శ్రీనివాసరావు పాల్గొని నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు . పాత బస్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ గా కొమ్ము ఉపేందర్ , కొత్త బస్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ గా జీడి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా ఎండీ ఖాన్ , ప్రధాన కార్యదర్శిగా ప్రతాప్ , కోశాధికారిగా కొమ్ము గిరిరాజు , కమిటీ సభ్యులుగా మల్సూర్ ఖాన్ , రాజేశ్వరరావు , ఎస్.కె కాసిం , దుస్సా శ్రీను , ఉపేందర్ , తాజుద్దీన్ ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు షకీల్ , సొందు , ఎస్.కె సలీం , వల్లభి మోహన్ రావు , నబి మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు .

## మాణిక్యారం ముద్దుబిడ్డ యడ్లపల్లి సంతోష్‌కు సన్మానం



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన యడ్లపల్లి సంతోష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యాక ఆదివారం తొలిసారిగా మాణిక్యారం వచ్చారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా రంజకంగా పరిపాలిస్తుందని, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తారని, ఎవరు నిరాశ పడవద్దు అని తెలిపారు. కార్యక్రమంలోభూక్యా కోటయ్య, భూక్యా వాచా, భూక్య సైదా, భూక్య చాందిని, యడ్లపల్లి రాము, గోసుల పుల్లారావు, జేత్తా, గన్యా, సక్రు, భూక్య పిచ్చా, ధారావత్ వీరన్న, కొర్లపాటి కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, కొర్లకుంట అనిల్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఈదర చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

## అవగాహన ర్యాలీ: ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు



**ఖమ్మం క్రైమ్, మహా:** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

# మధిర - జమలాపురం -మైలవరం - విజయవాడ బస్సు సర్వీస్ ప్రారంభం

**మధిర, మహా:** ఈనెల 23వ తేదీ నుండి మధిర డిపో పరిధి లో గల జమలాపురం నుండి మైలవరం మీదుగా విజయవాడ కు కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు మధిర డిపో మేనేజర్ శంకర్ రావు తెలియజేసారు. ఈ బస్సు మధిర లో ఉ.06:00 గ ల కు బయలుదేరి జమలాపురం – మైలవరం మీదుగా విజయవాడ కు 08:15 గం. లకు చేరుకొని తిరిగి విజయవాడ లో ఉ.08:30 ని. లకు బయలుదేరి మైలవరం– జమలాపురం మీదుగా మధిర కు ఉ.10:45 గం. లకు చేరుకొంటుంది.తిరిగి మధిర లో ఉ.11:00 గ.లకు బయలుదేరి అదే రూట్ లో విజయవాడ వెళ్లి అక్కడి నుండి మ.13:30 గ. లకు బయలుదేరి అదే రూట్లో 15:45 ని. లకు మధిర కు చేరుకొంటుంది. తిరిగి మధిర లో సాయంత్రం 16:00 గం, లకు బయలుదేరి జమలాపురం – మైలవరం – మీదుగా విజయవాడ కు 18:15 గ. లకు చేరుకొంటుంది. తిరిగి విజయవాడ లో 18:30 గం. లకు బయలుదేరి అదే రూట్ లో మధిర కు 20:45 ని.లకు చేరుకొంటుంది. కావున ఇట్టి నూతన సర్వీస్ ను ఆ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు యాదవులు కీలక పాత్ర వహించారని, ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు గా రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండి చేయి చూపించిందని, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలోగాని, జిల్లా రాష్ట్రస్థాయి నామినేట్ పదవులలోగాని యాదవులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదని అఖిల భారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నాడు ఖమ్మం బైపాస్ రోడ్ లోని స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 1992– 93 లో గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసింది, యాదవులకు గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, ఫెడరేషన్ కు నిధులు సమకూర్చింది తద్వారా ఎన్సిడిసి స్కీమును, తదితర స్కీములను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, మళ్లీ ఇప్పుడు ఏర్పాటైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవులను తప్పక గుర్తిస్తుందని, యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు.

# కోయగూడెం ఓసీలో పర్యటించిన డైరెక్టర్ ప్రాజెక్ట్స్ , ప్లానింగ్

**టేకులపల్లి - మహా :** సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్, ప్లానింగ్ కే. వెంకటేశ్వర్లు కోయగూడెం ఓ.సీ లో పర్యటించారు. ఈ సందర్భంగా పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ని అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ (పి.పి) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురైయ్యే సమస్యలను గురించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కోయగూడెం పి.ఓ గోవింద రావు, మేనేజర్ శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ రాందాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సండే బ్రిక్స్ ఛాలెంజ్ విజయవంతం

## బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువత

## ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్‌గా గుర్తించిన కలెక్టర్ జితేష్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన “సండే బ్రిక్స్ ఛాలెంజ్” విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ సెషన్ ప్రారంభానికి ముందే ు పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్రణాళికలు రూపొందించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి. ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక డిపిఎం /ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ ు “ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో” సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ ు టీ షర్టు మరియు క్యాప్‌లు కలెక్టర్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు. రెండవ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు.బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి గారు వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ు ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు.

వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్ గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు. అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, డి ఆర్ డిఎ, మెప్మా బృందాలు, మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు మరియు స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.



FOLLOW: @ANNTELUGU
23-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ann తెలుగు

# అటవీ అధికారి దోపిడీపై మావోయిస్టుల హెచ్చరిక

## లోతట్టు గ్రామాల్లో బెదిరింపులపై మావోయిస్టుల 'ప్రజాకోర్టు' ప్రకటన

## ఫారెస్ట్ గార్డులు-పట్వారీలపై రెడ్ అలర్ట్: కొంటా ఏరియా కమిటీ లేఖ



**భద్రాచలం, మహా:** సుక్మా జిల్లా కొంటా బ్లాక్‌లో మావోయిస్టుల హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. కొంటా, గోలపల్లి, కిష్టారాం, చింతగుఫా, పోలంపల్లి, డోర్నపాల్, ఎర్రబోర్, భెజ్జి వంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న ఫారెస్ట్ గార్డులు, పట్వారీలపై మావోయిస్టులు ఘాటుగా స్పందించారు. ఈ మేరకు కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా విడుదల చేసిన లేఖలో ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటానికి పిలుపుని చ్చారు. ప్రభుత్వాలు నక్సలిజం నిర్మూలన, అభివృద్ధి పేరుతో పోలీస్ స్టేషన్లు, శిబిరాలు, రోడ్లు, వంతెనల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, వాస్తవానికి అది స్థానిక గిరిజనులకు ఉపయోగపడే అభివృద్ధి కాదని మావోయిస్టులు పేర్కొన్నారు. ఫారెస్ట్ గార్డులు, పట్వారీలు ఈ పోలీసు శక్తిని ఆధారంగా చేసుకుని గ్రామాల్లోకి ప్రవేశించి, పేద గిరిజనులను బెదిరించడం, డబ్బులు దోచుకోవడం జరుగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా గిరిజనులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న భూమిని ఖాళీ చేయాలని అడవితండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని, అందుకోసం బలవంతపు లాంఛనాలు, వడ్డీ డబ్బుల వసూళ్లు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు మావోయిస్టుల లేఖలో ఉన్నాయి. ఫారెస్ట్ అధికారులు అటవీ సంపదను కొల్లగొడుతూ కోట్లు సంపాదించడమే కాక, ఇప్పుడు అమాయక గిరిజనుల జీవనాధారాలపైనా తమ చేతులు విస్తరించడాన్ని వారు తీవ్రంగా ఖండిం చారు. ఈ తీరుకు తాము సహించబోమని, ఆఫీసర్లు తమ పద్ధతులు మార్చుకోకపోతే ప్రజాకోర్టులో శిక్ష అనుభవించాల్సి వస్తుందని మావోయిస్టులు హెచ్చరించారు. దీనికి తాము వ్యతిరేక పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిక పంపారు. అటవీ సంరక్షకుల పేరుతో ప్రజలపై చేస్తున్న దౌర్జన్యాన్ని తాము మన్నించబోమని, అదే విధంగా గ్రామాల్లో జరగుతున్న అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలు గళం ఎత్తాలని పిలుపునిచ్చారు. భవిష్యపు ఘర్షణలకు నాంది కావొచ్చని బలమైన సంకేతం. కొంటా ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థ మరింత ఉద్రిక్తంగా మారే అవకా శాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ లేఖ నేపథ్యంలో అటవీ అధికారులు, రెవెన్యూశాఖ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది గిరిజనుల భవిష్య జీవనంపై ప్రభావం చూపే అంశంగా మారింది.

## వైరాలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం





**భద్రాద్రి కొత్తగూడెం, (మహా):** ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహాసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పురి నవతన్ డిమాండ్ చేశారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి పారిపోయారు. మరియు దీనిపై చుంచుపల్లి మండలం లో నిరసన తెలుపుతూ దళిత సంఘాల నాయకులు ఖండించారు. దుండగులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు. ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా వారిపై కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని తెలిపారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి



**భద్రాద్రి కొత్తగూడెం , జూన్ 22 (మహా):** జూన్ 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శికి సన్మానం



**సత్తుపల్లి, మహా:** టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగా సీతారాములుని సత్తుపల్లి యాదవ సంఘం నాయకులు మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అం దించి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అండగ ఉంటూ పార్టీని అభివృద్ధి చేసేందుకు కృషి చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కు అధిష్టానం ప్రధాన కార్యదర్శి అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నూతులకంటి.పెద్దిరాజు యాదవ్, కాళంగి.గురవయ్య యాదవ్, కర్రి.వెంకటేశ్వరావు యాదవ్ (చంటి), జోనిబోయిన.శ్రీనివాసరావు యాదవ్, మెట్టెల. సాయి యాదవ్, మొగిలిపువ్వు. సాయియాదవ్, తోట. నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు చేతికి మళ్లీ కల్టివేటర్ సాయం

**ఖమ్మం, మహా:** వెనుకబడిన రైతుకు ఆధునిక పద్ధతులు అందే దారిని మళ్లీ తీసినట్లయింది. కొన్నేళ్లుగా నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.. చిన్న, సన్నకారు రైతులకు జీవనోపాధి ప్రాణవాయువుగా మారనుంది. ఖర్చు తగ్గించి, దిగుబడి పెంచే దిశగా ప్రభుత్వం మరోసారి సబ్సిడీతో యంత్రాల పంపిణీపై అడుగులు వేసింది. రైతుకు భరోసా ఇచ్చే ఈ చర్య.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునర్జీవం ఇవ్వనున్న ఆశలు పెంచుతోంది. తెలంగాణ రైతుకు మళ్లీ యంత్రాల వంతు వచ్చింది. రాష్ట్రంలో కొన్నేళ్లుగా నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, పనిముట్లను సబ్సిడీపై అందించేందుకు రూ.104 కోట్లు కేటాయిస్తూ, పథకం అమలుకు మార్గం సుగమం చేసింది. ఇందులో భాగంగా శ్రమను తగ్గిస్తూ, కూలీ ఖర్చును నయం చేస్తూ, సమయాన్ని ఆదా చేస్తూ దిగుబడి పెంచే దిశగా వ్యవసాయ యాంత్రీకరణ కీలకంగా మారుతోంది. రైతు చేతికి కల్టివేటర్, రొటోవేటర్, వరినాటు యంత్రాలు, పవర్ టిల్లర్, పిచికారీ పరికరాలు వంటి ఉపకరణాలు అందడం వలన ఆయన్ను ఆధునిక వ్యవసాయ దిశగా మలుపు తిప్పనున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు 95 శాతం, ఇతరులకు 50 శాతం వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. పాత ప్రభుత్వం పథకాన్ని నిలిపివేయడం వల్ల గ్రామీణ రైతు చేతిలో పెట్టిన మొనగాడు మళ్లీ కొట్టుమిట్టాడే రైతుగా మారిపోయాడు. అప్పులు చేయడం, సాంప్రదాయ పద్ధతులతో కష్టాలు పడడం రోజువారీ తలంపులయ్యాయి. ఇప్పుడు ఈ పునరుద్ధరణ నిర్ణయం



ఆయన్ను మళ్లీ ఆధునిక వ్యవసాయ పంథాలో నడిపించనుంది. "ఇది రైతుల భవిష్యత్తుకు ఎంతో అవసరమైన దశ. చిన్న రైతుల శ్రమను తగ్గించేందుకు, పంటల దిగుబడిని పెంచేందుకు పథకాన్ని పునఃప్రారంభిస్తున్నాం. ప్రతి నియోజకవర్గానికి తగిన నిధులు కేటాయించి, రైతుల అవసరాల మేరకు పరికరాలను పంపిణీ చేస్తాం" అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ పునరుద్ధరణ నిర్ణయం ప్రకటించిన వెంటనే పల్లెల్లో రైతుల లోపు గుండెల్లో ఆనందం మొలిచింది. వ్యవసాయాన్ని కొనసాగించాలన్న ఆశ తిరిగి వెలిగింది. "మళ్లీ మమ్మల్ని గుర్తించారు. మేం రైతులం అని గుర్తుపట్టారు. ఇది నిజంగా ఓ బంగారు వార్త" అని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం సమర్థంగా అమలైతే.. ఖర్చులను తగ్గించుకుని, శ్రమను నియంత్రించి, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే మార్గంలో రాష్ట్రం ముందుకు సాగనుంది. ఇది కేవలం ఒక పథకం పునరుద్ధరణ కాదు.. ఇది రైతు పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.